# శివనామ స్మరణతో మారుమ్రోగిన కీసరగిరి క్షేత్రం

శివరాత్రి అనగానే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు.నగరానికి చెరువులో ఉన్న కీసరగుట్ట భక్తులకు ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం.




తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్

STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 27 ఫిబ్రవరి 2025 | పేజీలు-15


# ఆక్రమణదారుల గుట్టురట్టు

## పక్కాగా తేలనున్న నీటి లెక్కలు
## త్వరలో తేలనున్న ఎఫ్‌టీఎల్ లెక్కలు
## ఇప్పటికే 962 చెరువులకు నోటిఫికేషన్

హెచ్ఎండీఏ పరిధిలోని చెరువులకు సంబంధించి పూర్తి నీటి నిల్వ సామర్థ్యం (ఎఫ్‌టీఎల్) లెక్కలు తేలనున్నాయి. దీంతో ఎఫ్‌టీఎల్ ఆక్రమణదారుల గుట్టురట్టు కానుంది. ప్రస్తుతం హెచ్ఎండీఏలోని 7 జిల్లాల పరిధిలో 3,874 చెరువులను గుర్తించగా ఇప్పటికే 962 చెరువులకు ఎఫ్‌టీఎల్ తుది నోటిఫికేషన్ జారీ చేశారు. మరో 2,912 చెరువులకు ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన తర్వాత తుది నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. 12 సంవత్సరాల క్రితమే ఎఫ్‌టీఎల్ నిర్ధారణకు ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ నత్తను తలపిస్తోంది. ఎట్టకేలకు హైకోర్టు జోక్యంతో యంత్రాంగం ఉరుకులు పరుగులు పెడుతోంది. ఎప్పటికప్పుడు చెరువుల సమాచారాన్ని కోర్టుకు సమర్పించాల్సి రావడంతో అధికారులు తర్వతిగతిన ఈ తతంగం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

2 దశబ్దాల వరదను పరిగణలోకి తీసుకొని స్థానిక గ్రామ, రెవెన్యూ మ్యాపులను పరిశీలించి, పకడ్బందీగా ఎఫ్‌టీఎల్ నిర్ధారించిన తర్వాత ఆయా జిల్లా కలెక్టర్లు నోటిఫై చేస్తారు. తర్వాత దాన్ని మార్చేందుకు వీలు ఉండదు. అవుటర్ రింగ్‌రోడ్డు లోపల చెరువులను హైడ్రా కిందకు చేర్చుతూ ప్రభుత్వం జీవో 129 జారి చేసిన విషయం తెలిసిందే. ఈ చెరువుల వరకు లేక్ ప్రొటెక్షన్ అంతా హైడ్రా హ్యాండిల్ చేయనుంది. ఎఫ్‌టీఎల్ వరకు హెచ్ఎండీఏ నిర్ధారించినప్పటికీ వాటి పరిరక్షణ మాత్రం హైడ్రా చూడనుంది. ఈ ప్రాంతాల్లో చేపట్టే నిర్మాణాలు, లేఅవుట్లకు తొలుత హైడ్రా నుంచి క్లియరెన్సు వచ్చిన తర్వాతే హెచ్ఎండీఏ అనుమతులు ఇస్తుంది. నగరం చుట్టూ ఉన్న చెరువులకు భవిష్యత్తులో ఎలాంటి ఆక్రమణలకు గురి కాకుండా ఈ చర్యలు ఉపయోగపడనున్నాయి. ఒకవేళ ఆక్రమణలు జరిగినా ఎఫ్?టీఎల్?లో నిర్మాణాలున్నా హైడ్రా విచారించి చర్యలు తీసుకోనుంది. తాగునీటిని అందించే ఉస్మాన్?సాగర్?, హిమాయత్‌సాగర్? జంటజలాశయాలు సైతం ఈ జాబితాలోనే ఉన్నాయి. ఎఫ్‌టీఎల్? పరిధిని నిర్ధారించిన తర్వాత అప్పటికే ఉన్న ఆక్రమణలను కూల్చివేయాలి. అ స్థలంలో ఎలాంటి కట్టడాలను అనుమతులు ఇవ్వరు. చెరువులు, పచ్చదనం రక్షణ కోసం హెచ్ఎండీఏ ప్రత్యేక మాస్టర్‌ప్లాన్ రూపొందిస్తోంది.



# మహాశివరాత్రి వేళ.. వేలాది భక్తులతో కిటకిట



ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన భోళా శంకరుడు

భక్తుల శివనామస్మరణలతో మారుమోగిన మఖ్తల్ పట్టణం

మహాశివరాత్రి పర్వదినాన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక స్పర్శ దర్శనం

# ఘనంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు



అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చ కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి.

# గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం






**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**ఎన్నికలు నిర్వహణకు 233 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు.**

**పోలీస్ అధికారులు,సిబ్బంది ఎన్నికల విధులను సక్రమంగా నిర్వర్తించాలి**

**జగిత్యాల :** జిల్లాలో స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ఎన్నికల విధుల్లో భాగంగా పోలీస్ అధికారులు,సిబ్బందితో జిల్లా కేంద్రం లోని దేవి శ్రీ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన బ్రీఫింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఎన్నికల విధులకు సంబడించి పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఎన్నికల విధులు ఏవిధంగా పకడ్బందీగా నిర్వహించాలి అని, సిబ్బంది చేయవలసిన, చేయకూడాని విధుల గురించి జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా వివరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ... గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహించడం జరిగిందని అదే స్ఫూర్తితో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని ఎట్టి పరిస్థితులలోనూ వదిలి వెళ్లరాదన్నారు.ఓటు హక్కును వినియోగించుకోవడానికి వచ్చిన వారితో మర్యాద పూర్వకంగా ఉండాలని, అనవసర విషయాలు చర్చించవద్దన్నారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో పోలింగ్ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగే ఏ చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్ లు, మందుగుండు సామాగ్రి, ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేదం అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత ఉన్నతాధికారాలు ఆదేశాలు లేనిదే ఎవ్వరూ కూడా తమ విధులనుండి వెళ్లరాదన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరం గా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగటానికి ఆస్కారం ఉన్న వెంటనే సంబంధిత యస్.హెచ్.ఒ. లకు,రూట్ మొబైలు అధికారికి సమాచారం అంధించాలన్నారు.ఎట్టి పరిస్తుతుల్లోనూ అనాథరైజ్డ్ పర్సన్స్ పోలింగ్ స్టేషన్ లోనికి వెళ్లారాదని సూచించారు.జిల్లాలో మొత్తం (71) పోలింగ్ కేంద్రాల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుందని దీనికి సంబంధించి (233) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు. పటిష్టమేనా ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుంది (12) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, ఇద్దరు డీఎస్పీలతో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ,(6) సీఐ లతో స్ట్రైకింగ్ ఫోర్స్ టీమ్స్,ఎస్.ఐ లతో (18) పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, డిఎస్పీలు రఘు చందర్, రాములు,ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరీఫ్ అలీ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్,రవి,రామ్ నరసింహా రెడ్డి,సురేష్, రవి,ఆర్.ఐ లు వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

**పటిష్ట బందోబస్త్ మధ్య పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్‌ల తరలింపు**

పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా జిల్లా కేంద్రం లోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి ఎస్పీ సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎన్నికల సామగ్రి పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ అన్నారు.

## విజయ పేరును వాడుతున్నారు

**హైదరాబాద్ :** కొంతమంది ప్రైవేట్ డైరీ వారు విజయ పేరు తో తమ విజయ తెలంగాణ పాల ప్యాకెట్లను విక్రయిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి పాలను కొనుగోలు చేయవద్దని తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం లాలాపేట్ లోని విజయ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డైరీ ఎండి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు విజయ తెలంగాణ అని బ్రాండ్ ఉంటేనే పాలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా తెలంగాణ నకిలీ పాలను డిస్ట్రిబ్యూటర్స్ వెండర్స్ కొనుగోలు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే తాము కోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. ఇలాంటి నకిలీ విజయ పాల తో వచ్చిన ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని సూచించారు ఇవి ప్రజల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి తమ లోగోను పరిశీలించి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు

## ఉప్పల్ పిఎస్ పరిధి గాంధీ నగర్‌లో దోపిడీ దొంగల హల్చల్

**ఉప్పల్ :** గాంధీ నగర్ లోని నామన్ మార్కెటింగ్ హోల్ సేల్ కిరాణా షాపు షటర్ తొలగించి 7లక్షల రూపాయల నగదు దొచుకెళ్ళిన దోపిడీ దొంగలు. ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నామన్ మార్కెటింగ్ హోల్ సేల్ కిరాణా షాపును గ్యాన్ చండ్ శర్మ, రామ్ కిషోర్ అనే ఇద్దరు 8సంవత్సరాలనుండి గాంధీనగర్లో నడిపిస్తున్నారు. ఈ నెల శనివారం 22న రాత్రి 9 గంటలకు రామ్ కిషోర్ షాప్ క్లోజ్ చేసి వెళ్లారు.23 ఆదివారం తెల్లవారుజామున 5:30 హమాలి రాజు అనే వ్యక్తి నుండి షట్టర్ ఓపెన్ చేసి ఉందని ఫోన్ రావడం జరిగింది..షాప్ కి వచ్చి చూసే వరకు షాపులోని ఉన్న ఏడు లక్షల రూపాయల నగదును దొంగలు ఎత్తుకెళ్లారు...22వ శనివారం తేది అర్ధరాత్రి తరువాత, ఆదివారం 23న తెల్లవారుజామున షట్టర్ తొలగించి గుర్తు తెలియని దుండగులు ఏడు లక్షలు చోరీ చేశారు..షాప్ లోకి వెళ్లే ముందు దొంగలు షాప్ ముందు ఉన్నటువంటి సీసీటీవీ ని ఉంది బెండ్ చేసి, ఒక వ్యక్తి లోపలికి ప్రవేశించాడు... దొంగ షాప్ లోనికి ప్రవేశించి, నగదు దొంగలిస్తున్నటువంటి దృశ్యాలు షాపులో ఉన్నట్టు సీసీ కెమెరాలు

# మహాశివరాత్రి వేళ.. వేలాది భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు





**– ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన భోళా శంకరుడు**

**– భక్తుల శివనామస్మరణలతో మారుమోగిన మఖ్తల్ పట్టణం**

**– మహాశివరాత్రి పర్వదినాన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక స్పర్శ దర్శనం**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా ముస్తాబైన శివాలయాలు, మహాశివరాత్రి వేళ శివయ్య దర్శనానికి విచ్చేసిన వేలాదిమంది భక్తుల శివనామస్మరణలతో మఖ్తల్ పట్టణం మారుమోగింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఎంతో పవిత్రమైన, విశిష్టత గల శ్రీ మల్లికార్జున స్వామి ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం, శ్రీ కుంభేశ్వర స్వామి, శ్రీ అఖండ లింగేశ్వర స్వామి, శ్రీ నగరేశ్వర స్వామి,శ్రీ ఆత్మ లింగేశ్వర స్వామి,శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయాల లో తెల్లవారు జాము నుండి అర్చకులు ఎంతో విశిష్టత గల శివ లింగాలకు అభిషేకాల తో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామిశ్రీ మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక రుద్రాభిషేకం, అభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి మంగళహారతి ఇచ్చారు. కాకతీయుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీన మైన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కుంభేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు కౌశిక్ తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి త్రికాల పూజ,విశేష బిల్వార్చన,పుష్పార్చన తోపాటు శివరాత్రి సందర్భంగా భక్తులచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనా నికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేకంగా స్పర్శ దర్శనం కల్పించారు. రేపు మహాశివరాత్రి అమావాస్యని పురస్కరించుకొని స్వామివారికి పంచామృత అభిషేకం,బిల్వార్చన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి కళ్యాణోత్సవంతో పాటు పల్లకి సేవ కార్యక్రమం మహా మంగళారతి నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి తెలిపారు. శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు కౌశిక్ అత్యంత వైభవంగా శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 5 స్టార్ ఫైనాన్స్ ఏజెంట్ల వేధింపులకు గురైన నర్సింహులు

**– వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న నర్సింహులు**

**– కష్టమర్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వారు**

**– కర్నూలు గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి26:**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ క్యాతూర్ గ్రామానికి చెందిన నరసింహులు అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం, కర్నూల్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు వివరాలు ఇలా ఉన్నాయి నరసింహ అలంపూర్‌లో చిన్నగా బిర్యాని కొట్టు పెట్టుకొని నడిపేవాడు అయితే 5స్టార్ ఫైనాన్స్‌లో 4 లక్షలు లోన్ తిసుకున్న తర్వాత ప్రతి నెల చెల్లిస్తున్నాడు అయితే కొంత మట్టుకు లేట్ అవ్వడంతో నరసింహను తీవ్ర వేధింపులకు గురి చేసి ఇబ్బందులు పెట్టిన 5 స్టార్ ఫైనాన్స్ వారు కస్టమర్ల ప్రాణాలతో చాలగటంమేనేజర్లు,ఏజెంట్లు కలసి పలురకాల తీవ్ర వేధింపులకు గురి చేయడం వలన పూర్తి మర్యాదలు పోవడంతో మనస్థాపానికి గురై జిల్లెడుదిన్నె గ్రామ శివారులో పెట్రోలు పోసుకొని ఆత్మహత్యా యత్నం చేసుకోవడం జరిగింది. గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటు వంటి ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ అయ్యాయని లోన్ తీసుకున్న వారి ఇంటి దగ్గరికి వచ్చి మర్యాదలు పూర్తిగా తీస్తూ కస్టమర్లను వారి నోటుకి ఏది వస్తే అలా మాట్లాడుతూ వారిని హింసిస్తున్నారు. వారి ఆత్మహత్యలకు కారకులు అవు తున్నారు అందులో లోన్ తీసుకున్న వారికీ వేధింపులకు గురి చేస్తూ ప్రాణాలతో చాగలటం ఆడుతున్నారు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**అడ్డాకుల. ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)**

అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి మూలే వెంకటన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ మృతుని కుటుంబానికి సంతాపం తెలుపుతూ స్థానిక నాయకుల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల రాములు, టీచర్ మాల రవి, మాల లక్ష్మయ్య, మాల శేఖర్, మాల ఆంజనేయులు, పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

**– డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మహా శివరాత్రి పండుగ పర్వదిన సందర్భంగా ఎల్బీనగర్ నియోజక వర్గంలోని వివిధ ఆలయాలలో జడ్జెస్ కాలనీ శివాలయం మన్సూరా బాద్. వీరన్న గుట్ట శ్రీ భద్రకాళి రామ లింగేశ్వర స్వామి శివాలయ క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా వైభవంగా నిర్వహించినారు శివాలయాలకు భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పోటెత్తారు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేషంగా తరలివచ్చి ఆలయంలోని శివలింగాలకు పాలాభిషేకం చేశారు అనంతరం మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి వారి సతీమణి లతా నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు హయత్ నగర్ లో ఉన్న వీరన్న గుట్ట ప్రాచీనమైన దేవాలయం పైకి వాహనాలు వెళ్లేందుకు జాతీయ రహదారిపై నుండి గుట్టపై వరకు కాషాయ తోరణాలతో విద్యుత్ దీపాలతో అన్ని ఏర్పాట్లు చేసినారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగారాలు చేసుకునే విధంగా శివరాత్రి ఉపవాస దీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వారి సందర్భంగా అన్నారు అనంతరం దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

చంపాపేట్ డివిజన్‌లోని దుర్గానగర్ కాలనీలో పురాతన శివాలయం దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ పరమశివుని దర్శించుకోవడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సకల పంటలు పండాలని ఆ దేవదేవుని పరమేశుని వేడుకున్నామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష బీరప్ప భాస్కరరావు గురు ప్రసాద్ మొదలగు భక్తులు దర్శించు కోవడం జరిగింది.

# శివరాత్రి.. వైభవం.. కేతకీకి పోటెత్తిన భక్తులు

జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని శైవక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభన సంతరించుకున్నాయి. నది స్నానాలు ఆచరించి శివయ్యకు ప్రత్యేక పూజలు అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అష్ట తీర్థాల నిలయం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర దేవాలయం లో నవాహ్నిక బ్రహ్మో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి భారీగా పోటెత్తారు. స్వామి వారి ధర్మ దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవ, మేల్కొల్పు సేవ, మహా రుద్రాభి షేకం, మహా మంగళహారతి నిర్వహించిన అనంతరం ఉదయం 1:5 నిమిషాల నుంచి భక్తులకు ప్రవేశాన్ని దర్శనాన్ని అనుమతించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు భారీగా తరలివచ్చారు. జహీరాబాద్, కర్ణాటక బీదర్, నారాయణ ఖేడ్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్రగా వస్తున్నారు. ముందుగా భక్తులు అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనానికి క్యూ లైన్ లలో బారులు తీరారు. కేతకి ఆలయ పరిసరాలు "ఓం నమశ్శివాయ" పంచాక్షరి మంత్రాలతో ప్రతిధ్వనిస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, జిల్లా



కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాలతో ఎప్పటి కప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

**ఆలయంలో ప్రముఖుల పూజలు**

మహాశివరాత్రి పురస్కరించుకొని కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా న్యాయమూర్తి భవాని చంద్ర స్వామివారి దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. అదేవిధంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్వల్ రెడ్డి, హనుమంత రావు పాటిల్, తదితరులు ఇప్పటికే స్వామివారి దర్శిస్తున్నారు.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు దేవాలయాలను దర్శించుకున్న

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్ధం.ఉజ్వల్ రెడ్డి**

జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )

మహా శివరాత్రి సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గంలోని కేతకీ సంగమేశ్వర దేవాలయం(ఝరాసంఘం), సోమేశ్వర ఆలయం (గడివిధి), శివాలయం (శాంతి నగర్), సిద్దేశ్వర దేవస్థానం (అల్గోల్ రోడ్డు) బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. సిద్ధం. ఉజ్వల్ రెడ్డి సందర్శించి మహాశివుడిని దర్శించుకుని స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు. వారితో పాటు ఈ కార్య క్రమాల్లో సిడిసి చైర్మన్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, పి.



నర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ యంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- అన్ని వర్గాలకోసం పరితపించే వ్యక్తి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

మొయినాబాద్: ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చ కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుక ల్లో మొయినాబాద్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చ కార్య వర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు మొయినా బాద్ మండల బీజేపీ నాయకులతో కలిసి ఎంపీతో కేక్ కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా



నర్సింగ్ రావు మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఇలాంటి మంచి వ్యక్తి చేవెళ్ల ఎంపీగా ఉండడం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ప్రజల అదృష్టమని నర్సింగ్ రావు తెలిపారు. ఎక్కడ సమస్య ఉన్న పరిష్కరించే కొండావిశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు సేవా చేసేంత శక్తి భగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చ జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు మదాపురం శ్రీకాంత్, అజీజ్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్ చారి, శాబాద్ కిషన్ తదితరులు.

## కుంభమేళాలో డాబర్ ఆమ్లా 'మజ్బూతీకి త్రివేణి' ప్రచారం



ముషీరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :

భారతీయ మహిళలకు పోషణతో కూడిన జుట్టుకు పర్యాయ పదంగా చెప్పుకునే ప్రముఖ బ్రాండ్ డాబర్ ఆమ్లా కుంభమేళాలో 'మజ్బూతీకి త్రివేణి' ప్రచారం నిర్వహించినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ అంకుర్ కుమార్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది సంప్రదాయం, ఐక్యత, బలం మధ్య బంధాన్ని తెలుపుతుందని అన్నారు. రీడిఫ్యూజన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తరుణ్ చౌదరి మాట్లాడుతూ కుంభమేళా అనేది మిలియన్ల మంది ప్రజలను వారి విశ్వాసం, భాగస్వామ్య సంస్కృతి యొక్క బలంతో ఏకం చేసే ఒక సభ అన్నారు. కుంభమేళాలో డాబర్ ఆమ్లా ప్రచారం ప్రచారం త్రివేణి బ్రేడ్ ద్వారా ఈ ఐక్యత, బలాన్ని జరుపుకోవడం హర్షణీయం అన్నారు.

## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**- నిర్వహించిన ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్**



జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండల కేంద్రంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మాజీ ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, సీనియర్ నాయ కులు నామ రవికిరణ్, కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, నాయకులు ప్రభు పటేల్ ప్రవీణ్ పాటిల్, విజయ్ రాథోడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన కీసరగిరి క్షేత్రం





**- స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు**

కీసర,ఫిబ్రవరి,26 (ప్రజా జ్యోతి)

శివరాత్రి అనగానే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు.నగరానికి చెరువులో ఉన్న కీసరగుట్ట భక్తులకు ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం. తెల్లవారుజాము నుంచే భక్తులతో ఆలయ ప్రాంగణం మాడవీధులు కళకళలాడాయి,పేదల దేవుడిగా పిలవబడే శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు. పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారు. శివరాత్రి సందర్భంగా బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు అర్చకులు మహా లింగార్చన, దర్శనం, రాత్రి 11.35 లింగోద్భవ కాలంలో స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొనాలనుకునేవారు అభిషేకాలు నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం అమృత కాలంలో కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివుడికి ప్రత్యక పూజలు నిర్వహించి,అభిషేకం చేశారు. మాజీ రాజ్య సభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో స్వామివారి దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఒకపక్క గంటల తరబడి క్యూ లైన్ లో నిలిచిన భక్తులకు నిరాశ కూడా ఎదురయింది. విఐపి లకు రాజకీయ నాయకులకి మాత్రమే శీఘ్ర దర్శనాలు చేయిస్తూ, ఆన్లైన్లో అలాగే 500 రూపాయలు టికెట్ కొన్న వారికి మాత్రం గంటలకు వేచి చూడడంతో భక్తులు విరాశకు గురయ్యారు.

# ఘనంగా కైలాసగిరి శివాలయంలో మహా శివరాత్రి పూజ వేడుకలు

జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కైలాసగిరి శివాలయంలో భక్తులు బోలా శంకరుని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుండి బారులు తీరారు. ఒక్క జహీరాబాద్ ప్రాంతం ఉండే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి శివుని దర్శించుకున్నారు. కైలాసగిరి శివాలయంలో ఉదయం నుండి పరమేశ్వరునికి అభిషేకాలు రుద్రాభిషేకం పత్రిచే అలంకరించి భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులు వారి కోరికలు, మొక్కులు నెరవేర్చుకున్నారు. కైలాసగిరి శివాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, మాజీ ఎంపీ బీపీ పాటిల్ ఆ పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ



హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గణేష్ స్వామి నందు స్వామి భక్తులు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టల్ చైర్మన్ కు దక్కని గౌరవం

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి26:

పాఠశాలలో చైర్మన్ పేరుకే పరిమితం గ్రామ మహిళ సంఘాల లో ఉన్న వారికి పాఠశాలలకు చైర్మన్ నియమించారు.కానీ వారి ని పాఠశాల, గురుకాలలో ఎక్కడ కూడా వారికి గౌరవం లేదు ఏదైనా కార్యక్రమ జరిగిన వారికి సమాచారం లేదు అలాగే వారికి ఆ కార్యక్రమంలలో భాగం పంచుకునే అవకాశం లేదు ఏంటి మాకు సమాచారం లేదు అని అడిగితే చెర్మెన్ కి ఎందుకు చెప్పాలి అని మాకు అలా ఏమీ నిబంధన లేదు అంటున్నారు. స్థానిక మండల విద్య అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోని సందర్భం ఈ మధ్యనే జిల్లా కలెక్టర్ కస్తూరిబా పాఠశాలలో బస చేశారు కానీ అలాంటి సందర్భంలో కూడా ఒక చెర్మెన్ కి సమాచారం ఆహ్వానం కూడా అందలేదు.అలాంటప్పుడు చైర్మన్లను ఎందుకు నియమించాలని పెదిరిపాడు గ్రామానికి చెందిన కస్తూర్బా పాఠశాల చైర్మన్ మీనా కుమారి మండిపడ్డారు.పేరుకే చైర్మన్ అయితే ఎందుకని చైర్మన్ అన్న తర్వాత అక్కడి బాధ్యతలను పాఠశాలలు జరిగే కార్యక్రమాలలో భాగస్వామి కావాల్సి ఉంటుంది కానీ పెదిరిపాడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో నేను చైర్మన్ అయినప్పటినుండి ఇప్పటివరకు కూడా ఎలాంటి కార్యక్రమాలు జరిగిన ఆహ్వానం కానీ అందులో భాగస్వామి అయ్యే అవకాశం కూడా కల్పించడం లేదని తను మీడియాతో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి నోటి నుండి చైర్మన్ లకు తగిన గౌరవం ఇచ్చామని వారికి సమాజంలో గుర్తింపు ఉండే విధంగా పాఠశాలలో హక్కులను కల్పించామని చెప్పారు కానీ పేదిరిపాడ్ గ్రామంలో అది ఎక్కడ కూడా అమలు జరగడం



లేదు.పేరుకే మహిళ చైర్మన్లు కానీ వారికి ఎందులో కూడా భాగస్వామ్యం లేనట్టు పోతుంది అని అన్నారు చైర్మన్లు పేరుకు కాకుండా వారికి తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు.

## దత్తగిరిలో రుద్ర యజ్ఞం




జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ లోని ఝరాసంగం మండలంలోని ఆధ్యాత్మిక క్షేత్రమైన బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో బుధవారం మహా శివరాత్రి సందర్భంగా మంగళవారం 12 జ్యోతిర్లింగాల ఆలయం లో గణపతి పూజ, గోపూజ, రుద్ర యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, అర్చకులు వేద మంత్రాల మధ్య బర్దిపూర్ ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగింది.

## 'సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-25'కు ప్రొ.కుమార్ మొలుగారం

ముషీరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :



జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ.కుమార్ మొలుగరం ఈ సం. సర్ సివి రామన్ ఎక్స్ లెన్సీ అవార్డు-25 కు ఎంపిక చేసినట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28న ఈ అవార్డును ఓయూ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ఓయూ నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి.యూ నుండి మాస్టర్స్ డిగ్రీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి నుండి డాక్టరేట్ పొందాడని పేర్కొన్నారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు', ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఇయర్ 2018 ఇంజనీర్' అవార్డు, 2019లో స్మార్ట్ ఇన్ఫ్రా ట్రస్టీ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకు న్నట్లు తెలిపారు.

## భవాని మాతాలయంలో పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు

జహీరాబాద్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి న్యూస్ )



పట్టణంలోని 65వ నెంబరు జాతీయ రహ దారి పక్కన, మొగుడంపల్లి చౌరస్తా వద్ద గల భవాని మాతాలయంలో మంగళ వారం నాడు సాయంత్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వారు ఆలయానికి పూజలు చేయడానికి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకుడు రాజు పూజారి శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల్ సుభాష్ గుప్తా, డాక్టరు సిద్ధం ఉజ్వల్ రెడ్డి, సిడిసి చైర్మెన్ ఎంఎ మూబీన్, పార్టీ నాయకులు పి. నరసింహా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బండ్ల ఊరేగింపు..



మర్కూక్ , ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి )

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల పరిధిలోని చేబర్తి నర్సన్న పేట గ్రామాల మధ్యలో గల మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సన్న పేట యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండు గ్రామాల ఎడ్ల బండ్లు ట్రాక్టర్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఉదయం నుంచి అధిక సంఖ్యలో జనం మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. నేడు 27 న గురువారం: మల్లన్న స్వామి కళ్యాణం అగ్ని గుండాలు తొక్కుట నిర్వహించనున్నారు. అనంతపురం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామ చంద్రం, యాదవ సంఘం అధ్యక్షుడు పెద్ద గొల్ల నర్సింలు యాదవ్, బాలయ్య, వెంకటేష్, నరసన్నపేట గ్రామ యాదవ సంఘం కుల పెద్దలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## తిగుల్ లో ఎడ్ల ఊరేగింపు

జగదేవపూర్: ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి)



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయం లో బుధవారం భక్తులు అమ్మ వారిని దర్శించు కుని పూజలు నిర్వహించారు. అలాగే శివ లింగంకు పాలాభిషేకం చేసేందుకు పోటీ పడ్డారు. సాయంత్రం ఎడ్ల ఊరేగింపుతో అమ్మవారి కల్యాణోత్సవం కోసం చీరేశారు. ఆలయం చుట్టూ ఊరేగించారు. గురువారం అమ్మవారి కల్యాణోత్సవం, అగ్ని గుండాలు ఉంటాయని ఆలయ పూజారులు తెలిపారు. అలాగే జగదేవపూర్ లో మల్లన్న ఆలయంలో ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దౌలాపూర్, ఇటిక్యాల, చాట్లపల్లి, మునిగడప, తిమ్మాపూర్, పీర్లపల్లి తదితర గ్రామాల్లో శివాలయాల్లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివ నవస్మరణతో భక్తి పరవశం చేపట్టారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ డిజిపి గోపీనాథ్ రెడ్డి



చేర్యాల ప్రజాజ్యోతి :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ డిజిపి గోపీనాథ్ రెడ్డి బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి నీ దర్శించుకుని అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారి వెంట సీఐ శ్రీనివాస్ కొమురవెల్లి ఎస్ ఐ రాజు వారి వెంట ఉన్నారు ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం అందజేశారు.

# అవగాహనా లేకుండా మాట్లాడుతున్న మాజి మంత్రి.హరీష్ రావు

- స్థానిక , గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు ఖర్చు పరిమితి ఉండదు
- బీజేపీ అధికారంలోకి వస్తుందనేది కలనే
- 42గ్రామాలు తిరగని వ్యక్తి ఎమ్మెల్యేగా ఎలా గెలిచాడు
- హరీష్ రావు వ్యాఖ్యలపై స్పందించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):

స్థానిక,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు ఖర్చు పరిమితి ఉండదని.. ఎన్నో పదవులు చేపట్టిన మాజి మంత్రి. హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడటం విడ్డురంగా ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి ఆరోపించారు.బుధవారం చిన్నా రెడ్డి ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో పదవులు అనుభవించిన మాజి మంత్రి. హరీష్ రావు ఎన్నికల అవగాహన లేకుండా మాట్లాడరని...స్థానిక,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు ఖర్చు పరిమితి ఉండదని గుర్తు చేశారు. 8సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశానని.. ఏనాడూ వనపర్తి అభివృద్ధి విషయంలో అడ్డుకోలేదని..ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే చెప్పడం జరిగిందన్నారు. కొందరు వనపర్తి బీజేపీ జిల్లా నాయకులు కాంగ్రెస్ వర్గ పోరుతో అభివృద్ధి కుంటుపడిందని అంటున్నారని..సీఎం. రేవంత్ రెడ్డి చదువుకున్న వనపర్తిని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందనే కలలు కలగానే మిగిలిపోతాయని.. కార్యకర్తలు అవగాహన లేకుండా మాట్లాడటం తగదన్నారు. వైఎస్ఆర్ లాంటి మహా నాయకున్ని ఎదురించి ప్రత్యేక తెలంగాణ కోసం 41మంది ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించడం జరిగిందన్నారు.



42 గ్రామాలు కూడా తిరగని వ్యక్తి ఎమ్మెల్యేగా ఎలా గెలిచాడు

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మొదటి నుంచి పని చేసిన నేను,కాంగ్రెస్ కార్యకర్తల సపోర్ట్ లేకుండా.. 42గ్రామాలు కూడా తిరగని వ్యక్తి ఎలా ఎమ్మెల్యేగా గెలిచాడని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి ప్రశ్నించారు. వనపర్తి అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల ప్రతిపాదనలు తయారు చేసిన మీరు. ఓ సీనియర్ నాయకున్ని అడగలేదని. ఏక పక్షంగా పోతున్నది మీరని చిన్నా రెడ్డి మండిపడ్డారు. గోపాల్ పేట మండలాన్ని ఓ నాయకుడు ఏక పక్షంగా రాజ్యం ఏలుతున్నాడని.. గోపాల్ పేటలో ఏర్పాటు కావాల్సిన మార్కెట్ యార్డ్ ఓ వ్యక్తి స్వలాభం కోసం వేరే చోట ఏర్పాటు చేస్తుంటే తప్పుని చెప్పడం జరిగిందని అన్నారు.సత్యశీలారెడ్డి నా సహకారంతో సర్పంచుగా, ఆయన భార్య ఎంపీపీ కావడం జరిగిందని..ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని, ఇప్పటికైనా నాయకులు కలిసి పోతే కాంగ్రెస్ పార్టీకి మంచిదని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మాజి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బి. కృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి. ఖమ్మర్ మియా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి. బాబా, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, సురేష్ గౌడ్, బి. పరుశు రాం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి సహాయక చర్యలు వేగవంతం

- అత్యధిక టెక్నాలజీ పరిజ్ఞానాన్ని వినియోగించుకోనున్న సహాయక బృందాలు
- నిరంతరం పనిచేస్తున్న రెస్క్యూ బృందాలు
- రెండు రోజుల్లో టన్నెల్ చిక్కుకున్న వారిని వెలికి తీయడానికి కార్యాచరణం ప్రణాళిక

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి ప్రతినిధి)



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రమాదవశాత్తు చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ బృందం పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి తెలిపారు.బుధవారం ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డివెంకటరెడ్డి ,పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి, లతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి సి ప్రమాదంలో చిక్కుకున్న వారి ప్రాణాలను రక్షించేందుకు భారతదేశంలోని టన్నెల్ నిష్ణాతులందరినీ రప్పించడం జరిగిందని, వారి సేవలను వినియోగించుకొని సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. దేశంలో ఉన్న అత్యధిక సదుపా యాలు ఉపయోగించుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు టన్నెల్లో చిక్కుకున్న వారి ప్రాణాల పై ఆశలు వదులుకోలేదని ప్రాణాలతో బయటకు తీసుకురావాలని ఆశతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు, టన్నెల్ లోనీ ప్రమాద ప్రదేశంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయి ఉండడంతో రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున సహాయక చర్యలు నె మ్మదించాలని, తెలిపారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం, ద్వారా డిబిఎం ముందు భాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లతో ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాదం లోపల చిక్కుకున్న ఎనిమిది మందిని రక్షించేందుకు నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్ ర్యాట్ మైనర్ సేవలను వినియోగించు కొని పూర్తి ప్రణాళికతో రెండు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను సురక్షితం గా బయట పడేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఐదు రోజులు గా సర్వశక్తులు ఒడ్డి పోరాడుతుందని, అన్ని వ్యవస్థలను ఇక్కడే కేంద్ర కరింప చేసి పనిచేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్ (మార్కోస్ టీం)బలగాలు కుడా రంగంలోకి దిగాయని ఆయన తెలిపారు. తద్వారా సానుకూలంగా పరిణామాలు మారవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రమాద ప్రదేశంలో నిరంతరం పనులను పర్యవేక్షిస్తున్న జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ ను ఎస్పీని మంత్రి అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఉన్నత బృందాల అధికారులతో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ,కలెక్టర్ ,ఎస్పీ ఉన్నత అధికారులు తదితరులు ఉన్నారు

## భూకైలాస్ జ్యోతిర్లింగాలు మహా అద్భుతం మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్





**తాండూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి:**

వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం తాండలో వెలసిన భూకైలాస్ జ్యోతిర్లింగాల ఆలయాన్ని మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ సందర్శించారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని జరిగిన జాతర ఉత్సవాలకు, ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇట్టి జాతర వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ ఇంత అద్భుతంగా భూకైలాష్ జ్యోతిర్లింగాల ఆలయాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించిన వాసు పవర్ నాయకును అభినందించారు.పరమేశ్వరుని కరుణా కటాక్షాలతో తాండూర్ నియోజక వర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిం చారు. మహా శివరాత్రి పర్వాదినం సందర్భంగా తాండూరు మండలం అంతారం తాండలోని భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్స వాలు గత తొమ్మిది సంవత్సరాలుగా జరపడం లో ముఖ్య పాత్ర పోషించిన వాసు పవర్ ఒక శక్తివంతుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మారు మ్రోగిన హర హర మహాదేవ నామస్మరణలు



– సీతారాం పురంలోని శివాలయంలో గల జ్యోతిర్లింగాలు అభిషేకాలు చేస్తున్న భక్తులు



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ .26 (ప్రజా జ్యోతి )**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం బోయినపలి ్లలో గల శైవ క్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి. శివ ఆలయాలతో పాటు వివిధ ఆలయాల్లో భక్తుల శివ నామస్మరణతో బోయినపల్లి ప్రాంతం మారు మ్రోగిపోయింది తెల్ల వారు జామున నుంచి పెద్ద ఎత్తున భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించు కున్నారు. ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రం మైన పోస్ట్ ఆఫీస్ వెనకాల ఉన్న పురాతన దేవాలయం నందు తెల్లవారు జామునుంచే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు శివ మాల ధారణ స్వాములు శివ నామస్మరణ. శరణు ఘోషతో శివరాత్రి వేడుకలు కన్నుల పండుగ జరుపుకున్నారు. శివాలయంలో శివ మాల ధారణ స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.బోయినపల్లి బాపూజీ నగర్‌లో ని నల్లపోచమ్మ లో ఏర్పాటు చేసిన మహా శివలింగానికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శివుడికి రుద్రాభిషేకం, లింగాష్టకం, శివాష్టకం, ద్వాదశ జ్యోతిర్లింగ పూజ, మహా మంగళ హారతి నిర్వహించారు. స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.తెల్లవారుజామున నుండి స్వామి వారి దర్శనం కోసం ఈ ఆలయం నందు బారులు తీరారు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయం భక్తుల తో కిక్కిరిసి పోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివ ఆలయాలు శివనామ స్మరణతో మర్మోగించారు. కార్యక్రమంలో అజిత్ రామారావు, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, శ్రీకాంత్, రాధికా, రాణి, సునీత, తదితరులు పాల్గొన్నారు ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోయిన్పల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించి ఎప్పటికప్పుడు పర్య వేక్షించారు. సీతారాంపురం లోని శివాలయం లో గల జ్యోతిర్లింగ లకు అభిషేకాలు చేయడానికి భక్తులు తెల్లవారుజామున ఉండే పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు, దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శంకరయ్య , నాగభూషణం , లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రతిష్ట మహోత్సవం గద్వాల్

**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 26:**

జోగులాంబ గద్వాల జిల్లాలో బైబిల్ మిషన్ నూతన మందిర ప్రతిష్ట మహోత్సవం ఫిబ్రవరి 28 తేదీన ఉదయం 9గంటలకు సంఘాల చెరువు దగ్గర ప్రారంభవం మరియు రెండు గంటలకు ఆశీర్వాదం విందు ఉంటుంది. కాబట్టి అనేక ఇతర రాష్ట్రాలనుండి దైవ సేవకులు ఈ మందిరం ప్రారంభోత్సవానికి వస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వచ్చి దేవుని దీవెనలు పొందుకోవాలని మనవి. ఆహ్వానిస్తున్న వారు బైబిల్ మిషన్ దైవ సేవకుడు రెవ, అద్భుత కుమార్, మణి కుమారి, కుటుంబ సభ్యు.




## కురుమల అన్ని రంగాల్లో ముందుండాలి

– ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

– కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చేర్యాల, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :**

కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సిద్దులగుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ భానుక శివరాజ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత- వెంకన్న, సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని కురుమ, రాష్ట్ర నాయకులు అందే బీరన్న, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్న శ్రీశైలం, కామల్ల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సూర్న శ్రీకాంత్, మీస పార్వతి- సత్యనారాయణ, గొండ్ల శ్రీనివాస్, చిగుళ్ల రాములు, కడారి నవీన్, రాజు, మల్లేశం, మండల నాయకులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

– కన్నుల పండువగా స్వామి వారి కళ్యాణం



**అడ్డాకుల. ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి)**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని అడ్డాకుల మండలంలోని గ్రామాలలోని శివాలయాలలో శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం, సాయంత్రం అభిషేకం నిర్వహి ంచారు. అడ్డాకుల మండల కేంద్రంలో సాయంత్రం పార్వతీ పరమే శ్వరుల విగ్రహాలకు పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించి స్వామివారి పల్లకిని పురవీధుల గుండా ఊరేగించారు. గ్రామంలోని మహిళలు రాగి చెంబులు, బిందెలలో నీళ్లు తీసుకుని ఊరేగింపుగా వెళ్లి బొడ్రాయికి, శివాలయంలోని శివలింగానికి అభిషేకం నిర్వహించారు. అనం తరం శివాలయాల లో అర్ధరాత్రి 12 గంటల వరకు భజనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు, యువకులు, శివ స్వాములు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం..

**-వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో 439వ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు**





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 26.**

గురువారం నిర్వహించబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వెల్దుర్తి మండల కేంద్రంలో పోలింగ్ ఏర్పాటు చేశామని ఎమ్మార్వో కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్దుర్తి ఉన్నత పాఠశాల లో 439వ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్ల సంఖ్య 341 ఉండగా, ఇందులో 256 మంది పురుషులు, 86 మంది మహిళలు ఉన్నారని, అలాగే ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య 20 గా ఉందని, ఇందులో 14 మంది పురుషులు 6 మంది స్త్రీలు ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు..

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**-వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి**



**తాండూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన పర్సన్ గారి అంజిలప్ప అనే వ్యక్తి అనుమానాస్పందంగా నీటి గుంతలో పడి మృతి చెందినట్లు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎస్సై తెలిపిన విరమణ ప్రకారం మృతుడి భార్య పర్సన్ గారి అంజిలమ్మ ఫిర్యాదులో తన భర్త అపర్సన్ గారి అంజిలప్ప ఈ నెల 24న తలనొప్పిగా ఉందని మందు గోలీలు తీసుకువస్తానంటూ మెడికల్ షాప్‌కు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదని బుధవారం ఉదయం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేసే క్రమంలో మృతుడి సోదరుడు కరన్ కోట్ పోలీసులకు ఫోన్ చేసి తన సోదరుడు జీవన్గి రోడ్డు మార్గంలో గల ఓ నీటిలో గుర్తించామని సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నీటి గుంతలో తేలియాడుతున్న శవాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తాండూర్లోని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

# ఘనంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యాలాల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**



చేవెళ్ల ఎంపీ, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యాలాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు , పార్టీ శ్రేణుల మధ్య స్వీట్లు పంచుకొని జన్మదిన సంబరాలు జరుపు కున్నారు. పదవ తరగతి పరీక్షలో 10 జీపీఎస్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2వేల 500 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చేవెళ్ల నియోజకవర్గం కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. సామాన్య కార్యకర్తలకు కూడా గొప్ప పదవులు అందించే సంస్కృతి ఒక భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉందన్నారు. మండల బిజెపి పార్టీ అభివృద్ధికి అనునిత్యం ముందుంటానన్నారు. కొండ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు







**-శివ భక్తి పరవశ్యంలో తరించిన భక్తులు**

**-మీ నంబరు ఆలయానికి పోటెత్తిన భక్తజనం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ గిరిజ శంకర్**

**జడ్చర్ల : ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

హర హర శంభో శంభో శంకర అంటూ పోటెత్తిన భక్తులు శివనామ స్తోత్రాలతో జడ్చర్ల నియోజకవర్గంలోని జడ్చర్ల మిడ్జిల్ బాలానగర్ రాజాపూర్ నవాబుపేట ఊరుకొండ మండలాల్లోని శైవ క్షేత్రాలు భక్తజనంతో కిటకిటలాడాయి మహా శివరాత్రిని పురస్కరించుకుని బోలా శంకరుడు శివుడిని భక్తులు బుధవారం బ్రహ్మ ముహూర్తమున మేల్కొని తల స్నానం ఆచరించి భక్తి శ్రద్ధలతో మీనంబరంలోని పరిషవేదిశ్వర ఆలయానికి చేరుకొని అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి తన్మయత్వం చెందారు. ఉదయం నుండి ఉపవాస దీక్షలో ఉన్న భక్తులు సాయంకాలం వేల శివాలయంలో అభిషేకాలు నిర్వహించి పండ్లతో దీక్షను విరమించారు. శివరాత్రిని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషనర్ గిరిజ శంకర్ పరిషవేదిశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ ఆలయ సాంప్రదాయం ప్రకారం గిరిజాశంకర్కు స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు. స్వామి ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా బుధవారం రాత్రి నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వసతులను కల్పించారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణ సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు చేపట్టారు.

# బుర్ర మురళి గౌడ్ సహకారంతో నీటి సమస్య పరిష్కారం

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:**



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మంచినీటి బోరు గుంతలోనే పడిపోవడంతో విద్యార్థుల తో పాటు స్థానికులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. ఈ సమస్యను తన స్వశక్తితో పరిష్కరి ంచాలనే ఉద్దేశంతో పిలుట్ల గ్రామానికి చెందిన యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ముందుకు వచ్చి తన సొంత డబ్బులు ఖర్చు చేసి గుంతలో పడ్డ బోరు మోటర్ ను వెలికి తీయించి అప్పటికప్పుడే తిరిగి బోరు మోటర్ ను బిగించి నీటి సమస్యను పరిష్కరించారు, ప్రస్తుతం అక్కడ ఎలాంటి సమస్య లేకుండా పోయింది దీంతో గ్రామస్తులు బుర్ర మురళి గౌడ్‌ను ప్రత్యేకంగా అభినందించారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాఘవరెడ్డి, బెస్త కిష్టయ్య, కమటాల భాస్కర్, సతీష్ గొల్ల, స్వామి, బాసంపల్లి నర్సింలు, గాండ్ల ఆంజనేయులు, గుర్రాల బాలేష్, బుర్ర లింగం, బుర్ర వినయ్, సంద్రక్ విష్ణు, బండారి శ్రీకాంత్, బవిన్ రెడ్డి ,గ్రామస్తులు పాల్గొన్నారు

# శకలాలు తొలగిస్తే మళ్లీ కూలే అవకాశాలు ఉన్నాయి..

- ర్యాట్ హోల్ మైనర్స్ టీం హెచ్చరిక
- ఇండియన్ మెరైన్ కమాండో ఫోర్స్
- నేడు మార్కోస్ టీం బలగాలు కూడా రంగంలోకి దిగాయి




నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలు కాపాడడానికి మంగళవారం బుధవారం వెళ్లిన ర్యాట్ హోల్ మైనర్స్ ఎన్డీఆర్ ఎఫ్ బృందాలు సొరంగం లోపల చివరి దశకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా సొరంగంలో సహాయక చర్యలు భాగంగా టీబి ఎం మిషన్ వద్దకు చేరుకున్నామని అక్కడ ఎలాంటి శబ్దాలు కానీ, ఎలాంటి జాడలు కనిపియలేదని బృందాలు తెల్పి చెప్పాయి. కాగా సొరంగంలో బృందాలు కొన్ని వెళ్లలేని స్థానంలో కూడా ర్యాట్ హోల్ మైనర్స్ బృందం చివరి దశ వరకు చేరుకొని టిబిఎం మిషన్ వెనుక ముందు బాగా నా పూర్తిగా మిషన్ పై శకలాలు పడి ఉన్నాయని సొరంగం లోపల ఆశకులాలు తొలగిస్తే మళ్లీ సొరంగం కూలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ర్యాట్ హోల్ మైనర్స్ హెచ్చరించాయి. 15 ఫీట్ల నుంచి 16 ఫీట్ల వరకు ఆ ప్రాంతంలో నీళ్లు ప్రవహిస్తున్నాయని, దాంతోపాటు 200 మీటర్ల మేరకు బురద పేరుకు పోయి ఉన్నదని టీం బృందం స్పష్టం చేశారు, గతంలో టన్నెల్లో కూడా మేము రిస్క్ ఆపరేషన్ చేసి ఉత్తర కాశీలో 41 మంది ప్రాణాలు కాపాడమని కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదని ర్యాట్ హోల్ మైనర్స్ బృందం వివరించారు. బుధవారం కూడా లోపలికి రెస్క్యూలో భాగంగా వెళ్లిన ర్యాట్ హోల్ మైనర్స్ సాయంత్రం ఆపరేషన్ ముగించుకొని వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ దాదాపు ఘటన స్థలం నుంచి 200 మీటర్ల మేరకు బురదలో రోడ్డు మార్గం చేసుకుంటూ లోపలి వరకు వెళ్లి రావడం జరిగిందని అక్కడ ఎలాంటి శబ్దాలు కానీ చిక్కుకున్న వారి జాడ కూడా కనిపియలేదని కేవలం నీళ్ల శబ్దం లోపల భయంకరమైన పరిస్థితి నెలకొందని నీళ్లతో తడిసి ఉన్నదని ఆ ప్రాంతం మళ్ళీ కూలే అవకాశముందని వారు వివరించారు, అదేవిధంగా టన్నల్లో ప్రమాదం పొంచి ఉందని ఆ ప్రాంతంలో నీళ్లతో మట్టి దెబ్బలతో కొంత మేరకు టన్నెల్ ప్రాంతం దెబ్బతిందని తద్వారా ఆ ప్రాంతంలో ఎప్పుడైనా కూలిపోవచ్చని బృందం ఆశ భావ వ్యక్తం చేశారు. లోపల సహాయక చర్యలకు పరిస్థితి సహకరించడం లేదని పూర్తిగా మట్టి దెబ్బలతో పాటు పెద్ద పెద్ద శకలాలు పడి ఉన్నాయని మేము సాధ్యమైనంత వరకు అన్ని కోణాల్లో ప్రయత్నాలు కొనసాగించుకొని ఏమి చేసేది లేక వినతిరిగి వచ్చామని ర్యాట్ హోల్ మైనర్స్ బృందం సభ్యులు సూచించారు, సొరంగం లోపల మా వెంబడి ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, మేము ముందర మా వెనకాల వాళ్ళు ఉన్నారని అక్కడ ఎలాంటి జాడలు కనిపియలేదని లాస్ట్ చివరి దశ వరకు మా బృందం పోయి వచ్చిందని వివరణలో తెలిపారు. ఆ ప్రాంతం క్లియర్ చేయాలంటే చాలా సమయం పడుతుంది అని మేము వెళ్లిపోవడం జరుగుతుందని ఇక్కడ చేసేది ఏమీ లేదని, లోపల వారు బ్రతికి ఉన్నారా ఎలా ఉన్నారని మీడియా వాళ్లు అడగగా.. దానికి ఎలాంటి సమాధానం చెప్పకుండా అక్కడ ఎలాంటి ఆనవాళ్లు కనిపియలేదని మీడియా ద్వారా పేర్కొన్నారు.

## శివనామ స్మరణతో మారుమ్రోగిన గ్రామాలు





మోమిన్ పేట్. ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని ఆలయాలన్ని శివనామ స్మరణతో మారుమ్రోగాయి. బుధవారం మండల కేంద్రం లోని సంగమేశ్వర ఆలయం, విఠలేశ్వరాలయం, రాళ్లగుడుపల్లి రామలింగేశ్వర ఆలయం, వెల్చాల్ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం , ఎన్కతల శ్రీ శనీశ్వరాలయం, పలు గ్రామాల ఆలయాల్లో భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసముల తో మహిళలు, ప్రతి ఒక్క హిందువుకు సంవత్సరానికి ఒకసారి వచ్చే మహాశివరాత్రి పండుగకు ముందు రోజే ఇంటింటా ఉపవాస దీక్షలు చేపట్టి సాయంకాలం వివిధ ఆలయాలలో శివనామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రంతా జాగరణ, భజనలు చేసి తదుపరి రోజు ఉపవాస దీక్షను పూర్తి చేసుకొని పండుగను నిర్వహించుకుంటారు.

# కన్నుల పండుగగా శ్రీ శివపార్వతుల కళ్యాణం



- మహాశివరాత్రి పర్వదినాన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక స్పర్శ దర్శనం

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. బుధవారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో కాకతీయుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీనమైన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో పట్టణంలోనే అతిపెద్ద శివలింగం మరియు బ్రహ్మ సూత్రం శివలింగం కలిగి ఉన్న ఏకైక దేవాలయం. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కుంభేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు కౌశిక్ తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి త్రికాల పూజ,విశేష బిల్వర్చన,పుష్పార్చన తోపాటు శివరాత్రి సందర్భంగా భక్తులచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేకంగా స్పర్శ దర్శనం కల్పించారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు, వేద పండితులు రాఘవేంద్ర చార్యులచే వందలాది భక్తుల మధ్య శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా రమనీయంగా కొనసాగింది. శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకున్నారు. మరోవైపు ఆలయ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్త డి.శ్రీనివాస చారి,కౌశిక్, వంశీజోషి, బాల్చెడు మల్లికార్జున్, అఖిల రాజశేఖర్ రెడ్డి, దేవరింటి నరసింహారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం





యాలాల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

యాలాల మండల జుంటుపల్లి రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయ ధర్మకర్త పార్థసారథిరావ్ దేశ్ ముఖ్ ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మరో ఆలయ ధర్మకర్త హనుమంతరావు దేశ్ ముఖ్, శివపార్వతుల సేవలో తరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. శివపార్వతుల కళ్యాణం ఎంతో పుణ్యకార్యం అన్నారు. ఎన్నో జన్మల పుణ్య ఫలితంగా ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొన దం చాలా సంతోషంగా ఉందన్నారు. శివ పార్వతుల కృపా కటాక్షాలు ఎల్లవేళలా ప్రతి ఒక్కరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందన్నారు. శివపార్వతుల చల్లని కృపతో మండల ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంగాయి పల్లి మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# భక్తి శ్రద్ధలతో ఆలయాల్లో పూజలు

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి ప్రతినిధి)

మహాశివ రాత్రి సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా పలు మండలాల్లో శివరాత్రి పండుగను పురస్కరించుకొని, ఆలయాలల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు గావించారు. అదే విధంగా తిమ్మాజీపేట మండలం కేంద్రంలో శివ ఆంజనేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాగది కవిత అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ సాగాది వేణుగోపాల్ గౌడ్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ శివరాత్రి వేడుకల్లో వివిధ పార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

-డాక్టర్ కే.రవికుమార్



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే.రవికుమార్ అన్నారు. బుధవారం అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని నవజాత శిశువుల ప్రత్యేక యూనిట్‌ను ఆకస్మికంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా నవజాత శిశువులకు అందిస్తున్న ఆరోగ్య సేవలను పరిశీలించి, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తో మాట్లాడి ఆరోగ్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేస్తు ప్రతి రోగికి మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకాల స్టోర్ మేనేజర్ డి. కుమార్, ఆరోగ్య కార్యకర్తలు యాదగిరి, అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# దుశాంత్ ముదిరాజ్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన పామేనా బీమ్ భరత్




మొయినాబాద్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ పద్మావతి కాలనీలో ప్రతిష్ నగర్ గ్రామానికి చెందిన దుశాంత ముదిరాజ్ , మరియు మల్లేష్ వారి శ్రీ మణికంఠ రియల్ ఎస్టేట్స్ నూతన ఆఫీసును ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న మండల అధ్యక్షులు మాణయ్య, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, విఠల్, అజీజ్ నగర్ గ్రామ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, శ్రీశైలం, మాణిక్ రెడ్డి, నరేందర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి , రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పబ్బ మహేష్ గుప్త...

- 5 వేల రూపాయలతో పాటు నిత్యావసర సరుకులు అందజేత.
- లింగోజీగూడ నిరాశ్రయులను ఆదుకున్న మహేష్ గుప్త.



శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:

గత నాలుగు రోజుల క్రితం మండలంలోని లింగోజీగూడ గ్రామంలో అగ్ని ప్రమాదంలో మాల ప్రభాకర్ నివాస పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావడంతో మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త బుధవారం తన స్వంతంగా 5 వేల రూపాయలతో పాటు ఒక నెలకు సరిపడే నిత్యావసర సరుకులను అందజేసి గుడిసె కాలిపోయి నిలువ నీడ లేకుండా రోడ్డున పడిన లింగోజీగూడ నిరాశ్రయులకు అండగా నిలిచారు. ఈసందర్భంగా పబ్బ మహేష్ గుప్త మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ప్రభాకర్ నివాస పూరి గుడిసె పూర్తిగా దగ్ధం కావడం దురదృష్టకరమని, బాధిత కుటుంబానికి మరింత సహకారం తప్పకుండ అందిస్తానని ఆయన అన్నారు. ప్రమాద విషయం తెలుసుకుని బాధిత కుటుంబానికి బాసటగా నిలిచిన దాత పబ్బ మహేష్ గుప్తకు గ్రామస్తుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగ్యారి యాదగిరి, ఎర్రోళ్ల కుమార్, శేఖర్, కంటాల సందీప్ అన్నారు.

# జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న

- తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి,



బషీరాబాద్ ఫిబ్రవరి 26ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం జీవన్గి కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాలు మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా బుధవారం రోజు ప్రత్యేక పూజలు అభిషేకలు అర్చనాలు నిర్వహించి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేకు, ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. నవాంద్గీ శివాలయం నందు, నీళ్లపల్లి ఏకాంబిరి రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది,నావంద్గి శ్రీ కూడలి సంగమేశ్వర దేవస్థానం జాతర ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన జాతర రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్,మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, వెంకటేష్ మహారాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలాల్ నరసింహులు గౌడ్ ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు, మునీందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి,వెంకట్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరారెడ్డి, రాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ చంద్రశేఖర్, రాజా వర్ధన్ రెడ్డి, హంపి రెడ్డి, భీమ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రఘునాథ రెడ్డి, నాగయ్య, కురుపతి, పవన్ ఠాకుర్, సిద్దు, సాయిలు గౌడ్ నరేష్ చౌహాన్, జీవన్గి గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో పులకించిన భక్తులు




కొడంగల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్ :

శివ నామస్మరణతో కొడంగల్ నియోజకవర్గం మారుమోగింది. బుధవారం మహా శివరాత్రి కావడంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు మహా శివరాత్రి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలో కోరిన కోర్కెలు తీర్చుతూ భక్తులకు కొంగు బంగారాన్ని అందిస్తున్న మహాశివుడునీ హర హర మహాదేవ అంటూ శివాలయాలు ఉదయం నుంచే చిన్న పెద్ద తేడా లేకుండా తెల్లవారుజామున స్నానాలు చేసి ఆదిదంపతులను దర్శించుకునేందుకు శివాలయాలకు భక్తులు క్యూ కట్టడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాల ఎదుట భక్తులు బారులు తీరి స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని గాడి బాయి శివాలయంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. గాడి బాయి శివాలయానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి చేరుకోగా పురోహితులు కిట్టు స్వామి శాలువాతో సన్మానించి ఆహ్వానించారు, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు మధుసూదన్ యాదవ్, కోట్ల మహిపాల్, కోట్ల యాదగిరి, సో మ్ నాథ్ లు గాడి బాయి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తో పాటు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయినగర్ లో పాత శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నేత యుగంధర్ రెడ్డి



బాలానగర్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో మహాశివరాత్రి సందర్భంగ బ్రహ్మరాంబ సమేత మల్లికార్జున స్వామీ వారి దేవస్థానంలో, ఫతేనగర్ పాత శివాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ ఛైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, శ్రీనివాస్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్ బాబు, ఎస్సీ విభాగం జిల్లా సభ్యులు జిల్లా శివ కుమార్, చింటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**- చేవెళ్లలో ఘనంగా నిర్వహించిన బిజెపి పార్టీ నాయకులు**

**- పేద విద్యార్థులకు ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందజేత**

**చేవెళ్ల ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ):**

చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో స్పూర్తి రెస్టారెంట్ పైన మినీ హాల్లో బిజెపి రాష్ట్ర జిల్లా మండల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె. ఎస్ రత్నం పార్టీ నాయకులు కార్యకర్తలు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డిని శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కటింగ్ అనంతరం ఎంపీ కొండ మాట్లాడుతూ. పేద విద్యార్థుల చదువులకు కృషి చేస్తానని తెలిపారు. జస్టిస్ కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ తరపున ఎంపీ కొండ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతిలో మెరుగైన ప్రతిభ చాటిన 60 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2వేల 500 వందల చెక్కులు అందజేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదివి తల్లిదండ్రులతో పాటు ప్రాంతానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. అలాగే చేవెళ్లలో పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల నిర్వహణకుగాను రూ.2 లక్షలు చెక్కు అందజేశారు. ప్రతి ఏటా పేద విద్యార్థుల చదువులకు తమ ట్రస్టు తరపున సాయం అందిస్తున్నట్లు ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి, రాష్ట్ర ఎండోమెంటల్ సభ్యుడు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు వైభవ్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ అడ్వైజర్ కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, ఓబీసీ జిల్లా నాయకుడు ఆంజనేయులు గౌడ్, ఇంద్రసేనారెడ్డి, జయసింహారెడ్డి, బండారి శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రత్నం, రామకృష్ణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు శర్వలింగం, చేగురి ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మచ్చేందర్ రెడ్డి, అశోక్, ప్రకాష్, అభిలాష్ రెడ్డి, కిచెన్న గారి వెంకట్ రెడ్డి, అల్లి శ్రీశైలం, బుర్రన్ విట్టలయ్య, మధుసూదన్ రెడ్డి, ఐదు మండలాల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గంలో మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :**

మహా శివరాత్రి పండుగ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని కూకట్ పల్లి, మూసాపేట్, భరత్ నగర్, ఐడీఎల్ చెరువు రోడ్డు లోని పాప గుడి, హౌసింగ్ బోర్డ్ రోడ్డు నె%శీ% 3,6 పలు శివాలయాలను కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ శివలింగానికి పాలు, తేనె మరియు నీరు వంటి పవిత్రమైన నైవేద్యాలతో రుద్రాభిషేకం చేశారు. ఈ నేపథ్యంలో బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం భక్తులు కఠినమైన ఉపవాసాన్ని పాటించి, పండ్లు, పాలు మరియు నీరు మాత్రమే తీసుకుని "ఓం నమః శివాయ" వంటి మంత్రాలను పఠిస్తు రాత్రంతా మేల్కొని జాగరణతో భజనలలో పాల్గొంటారని, ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని మహాదేవునికి ప్రార్థించా నని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తూము వేణు, పి. నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సబ్బిడీ భాస్కర్, తూము కొండల్, ఎండీ నయీమ్, మైసయ్య, వెంకటేష్ యాదవ్, అశోక్, మేకల రమేష్, శివ చౌదరి, రమణ, శ్రీహరి పటేల్, శశిపాల్ సింగ్, నరేష్ , మైసయ్య యాదవ్, సంధ్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# సబిత ఇంద్రారెడ్డి నివాసంలో మండల్ బిఆర్ఎస్ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు

**మొయినాబాద్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి )**

మహాశివరాత్రి సందర్భంగా మాజీ విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డిని మొయినాబాద్ మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన మొయినాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి మొయినాబాద్ మండలం పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీహరి యాదవ్, షాబాద్ ప్రవీణ్, పూసల పరమేష్, హిమాయత్ నగర్ మాజీ సర్పంచ్ మంజుల రవి యాదవ్ ,షాబాద్ రాజు, మాజీ శాంతి యువజన సంఘం అధ్యక్షులు జల్లెల్ల మల్లేష్ యాదవ్ ,నెమలిగారి రవి, చాకలి అరవింద్,దేవిడ్, శ్రవణ్ కుమార్ మరియు తదితర నాయకులు కలవడం జరిగింది.



# కర్మన్ ఘాట్ ఆలయ భక్తుల నిత్య అన్నదాన కోసం రూ.1,01,000 విరాళం అందజేసిన పుప్పాల అజయ్ కుమార్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :**

హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చత్రినాక వాస్తవ్యులు పుప్పాల అజయ్ కుమార్ బుధవారం మహా శివరాత్రి పురస్కరించుకుని శైవ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వార్ల దర్శించుకున్నారు ఈ సందర్భంగా హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానంలో వారి కుటుంబ సభ్యులతో పాల్గొని భక్తుల కోశాసం శాశ్వత నిత్య అన్నదానం చేయాలని తలంచి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో కుటుంబ సభ్యులందరూ సుఖ శాంతులతో ఆయు రారోగ్యాలతో ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ నేపథ్యంలో ఈ ఆలయానికి దర్శనం కోసం వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం నిత్యం దానం నిర్వహించాలనే సంకల్పంతో భక్తుడికి భగవంతుడికి అను సంధానంతో రూ. 1,01,000 అక్షరాల ఒక లక్ష వెయ్యి రూపాయలను భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్వహణలో భాగంగా కర్మన్ ఘాట్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి లావణ్యకు ఆలయంలో ఆ భగవంతుడి కృప కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వెంకటయ్య, వేణు గోపాల్ లయన్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సృష్టిలో ప్రతి అణువు పరుమ శివుడే ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

**-దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి దంపతులు**

**తొగుట ఫిబ్రవరి26 (ప్రజా జ్యోతి ):**



సృష్టిలోప్రతి ఆణువు పరమ శివుడి అని పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢవిల్లాని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజికర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున మండల పరిధిలోని రాంపూర్ కోటి లింగేశ్వరా ఆలయంలో శ్రీ గురు మదవనంద స్వామి ఆధ్వర్యంలో జరిగిన శివ పర్వతుల కళ్యాణం లో సతి సమేతంగా పాలొన్నారు.ఈ ఈ సందర్భంగా విగ్రహా ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాకులు వారి దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆ పరమశివుడు ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధరి లత నరేందరెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి.మాజీ సర్పంచ్ చెరకు విజయ్ రెడ్డి.పగల కొండల్ రెడ్డి. ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శిరేపకా తిరుపతి .మహిపాల్ రెడ్డి. శ్రీనకార్ రెడ్డి.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి ముదిరాజ్ సోలిపేట ప్రసాద్ రెడ్డి.పబ్బతి మల్లారెడ్డి.రాజి రెడ్డి.తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కూకట్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా శేరిలింగంపల్లి పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని చంద్రకాంత్ ను జనంపల్లి సురేందర్ రెడ్డి కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. శివరాత్రి సందర్భంగా దీనబంధు కాలనీ, వెంకటేశ్వర్ నగర్, ఆల్విన్ కాలనీ, ఎల్లమ్మబండ తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, చంద్రకాంత్, జె. పురేందర్ రెడ్డి తదితరులు పాల్గొని పూజా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు




చిన్నకోడూర్ , ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): మండల పరిధి మాచాపూర్. సాలాంద్రి గ్రామంలోని మహా శివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శనం చేసుకున్న. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలోని శివాలయానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. త్వరలో పనులు ప్రారంభం చేసేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## దరువు అంజన్న మతృమూర్తి మృతి

రాయపోల్, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి



రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ గాయకులు కళాకారుడు కమ్మరి అంజయ్య అలియాస్ దరువు అంజన్న మతృమూర్తి కమ్మరి లల్లితమ్మ అనారోగ్యంతో బుధవారం మృతి చెందడంతో ఆమె స్వగ్రామైన రాయపోల్ మండల కేంద్రంలోని ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆమె బీడీలు చేస్తు పిల్లలను మంచిగా చదివిపించి మంచి పేరుతెచ్చుకుంది. గ్రామంలో అందరితో కలగోలుపుగా ఉంటూ లల్లితమ్మ అనారోగ్యంతో బాధపడతు శివరాత్రి పండుగ రోజున మృతి చెందడం. పట్ల రాయపోల్ గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె కుమారుడు హైదరాబాద్లో ఉండడంతో ఆమె కుడా అక్కడనే ఉంటున్నారు. లల్లితమ్మ చివరి చూపులు చూసేందుకు రాయపోల్ గ్రామం నుంచి వెళ్లారు. కాగా దరువు అంజన్న మతృమూర్తి మృతి చెందడం పట్ల అతని మిత్రులు, 1994 సంవత్సరం పూర్వ విద్యార్థులు సంతపం వ్యక్తం చేశారు

# కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం గా గుర్తింపు





- భవిష్యత్ లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం
- మహాశివరాత్రి నేపథ్యంలో పొట్లపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో బుధవారం స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అందుతున్న సౌకర్యాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్వరత్వరగా క్యూ లైన్ లలో ఉన్న భక్తులను దర్శనానికి పంపించాలని అధికారులకు సూచించారు. క్యూ లైన్ లో నిల్చున్న భక్తులతో ముచ్చటించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ లో హెల్త్ చెకప్ చేయించుకున్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పొట్లపల్లి స్వయంభు రాజరాజేశ్వర స్వామి హుస్నాబాద్ ప్రాంత వాళ్ళే కాదు ఇతర జిల్లాల వాళ్ళకు కూడా కొంగు బంగారం అని పెద్ద ఎత్తున ప్రతి సోమవారం స్వామి వారిని దర్శించుకుంటారని తెలిపారు. మహాశివరాత్రి ఉదయం నుండే అభిషేకాలు జాగరణ లతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారన్నారు. మహా శివరాత్రి సందర్భంగా అధికారులు ముందే సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకొని అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్ లో దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం అన్నారు. 20 సంవత్సరాలుగా పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతి శివరాత్రికి దర్శించుకుంటున్న అని తెలిపారు. ఆరెపల్లి నుండి పందిల్ల వరకు పొట్లపల్లి మీదుగా డబుల్ రోడ్డు వేయడం జరిగిందన్నారు. భక్తులకు శాశ్వత డ్రింకింగ్ వాటర్ అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ ప్రాంతం అంత ప్రాజెక్టు లు పూర్తి అయినా మంచి పంటలతో సుభిక్షంగా ఉండలని అందరూ ఆయు ఆరోగ్యాలతో ఉండలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండా చైర్మన్ బొలిశెట్టి శివయ్య, బంక చందు, చిత్తారి పద్మ రవీందర్, మాజీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ అక్కు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గుగ్రాల లింగారెడ్డి, బూరుగు కృష్ణస్వామి, పెరుమండ్ల నర్సాగౌడ్, గుగ్రాల సంజీవరెడ్డి, మైదులిశెట్టి వీరన్న, వెన్నె రాజు , బొంగోని శ్రీనివాస్, బోనగిరి రజిత, పచ్చిమట్ల రాదా, గడిపే రమా తోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పబ్బ మహేష్ గుప్తా జన్మదిన వేడుకలు

- పుట్టినరోజు కావడంతో పలు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహేష్ గుప్త

శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 26:




మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలో ప్రముఖ సంఘ సేవకులు శివంపేట తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు పబ్బ మహేష్ గుప్త జన్మదిన వేడుకలు బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగాయి.పబ్బా మహేష్ గుప్తా మాజీ ప్రజాప్రతినిధి,కావడమే కాకుండా ప్రముఖ సేవా సంకల్పం గల వ్యక్తి కావడంతో వివిధ ప్రాంతాల నుండే, కాకుండా శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి వందలాదిగా జనం తరలి వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది, నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి నుండి ఆయన అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తన స్వగృహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. శివరాత్రి రోజు మహేష్ గుప్త జన్మదిన కావడంతో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ,ఈ సందర్భంగా శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి. రవి, గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, ఆధ్వర్యంలో సభ్యులు మహేష్ గుప్తాను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్ రెడ్డి, నాయకులు బాసంపల్లి రామా గౌడ్, ముద్ద గళ్ళ లక్ష్మీనరసయ్య,పోచ గౌడ్, వంజరి కొండల్, ఖదీర్, త్రినేష్ గౌడ్, ముద్ద గళ్ళ రాజు,మీయ్యడి సింహం,దొడ్లే అశోక్,వజ్జ హరి, పంబల సంతోష్, లతోపాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు. అనంతరం మహేష్ గుప్తా అభిమాని పత్రాల త్రినేష్ గౌడ్, మహేష్ గుప్తా పేరుపై ప్రత్యేకమైన సాంగ్,చిత్రీకరించి సిడిని త్రినేష్ గౌడ్,అతని అనుచరులు కలిసి మహేష్ గుప్తాకు బహుకరించారు.

# మార్చి 8వ తారీఖున ఖేడ్ కోర్టులో లోక్ ఆధాలత్: ఎస్సై వెంకట్ రెడ్డి

- నారాయణఖేడ్ జ్యూడిషనల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో లోక్ ఆధాలత్ ద్వారా పాత కేసులు రాజీ కుదుర్చుకునే అవకాశం: ఎస్సై వెంకట్ రెడ్డి

సిర్గాపూర్ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీస్ స్టేషన్లో బుధవారం ఎస్సై వెంకట్ రెడ్డి పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ… మండల పరిధిలోని ప్రజలకు వచ్చే నెల మార్చ్ 8వ తారీఖున జ్యూడిషనల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్ నారాయణఖేడ్ కోర్టులో " లోక్ అదాలత్" ఉంది. కాబట్టి మీకు తెలిసిన వాళ్ల మీద, మీ మీద, మీ బంధువుల మీద ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజీ (కాంప్రమైజ్ ) చేసుకునేందుకు అవకాశం ఉంది. రాజీ చేసుకునే ఇరు వర్గాలవారు మార్చ్ 1– 8 వరకు పోలీసు స్టేషన్ (లేదా) కోర్టుకి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుతాయి. రాజీ కుదుర్చుకునెందుకు వీలున్న కేసులు 1.యాక్సిడెంట్ కేసులు 2.కొట్టుకున్న కేసులు 3.చీటింగ్ కేసులు 4.చిట్ఫండ్ కేసులు 5.భూతగాదాలు కు సంబంధించిన కేసులు 6.వివాహ బంధానికి సంబంధించిన కేసులు 7.చిన్నచిన్న దొంగతనం కేసులు 8. అక్రమ రవాణా (ఇసుక,మట్టి,కట్టెలు, మద్యం మరియు ఇతరములు) 9.పేకాట కేసులు ఇవి లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు. దీనికోసం ఫిర్యాదుదారుడు మరియు నేరస్తుడు ఇద్దరు తమ యొక్క ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్ (లేదా) కోర్టుకి రావాల్సిందిగా ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

# చేవెళ్లలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు





- ఘనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి, భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం
- శివనామస్మరణతో మారుమోగిన వెంకన్న సన్నిధి కొనగట్టు క్షేత్రం
- శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చేవెళ్ల పరిధిలోని శివాలయాలు భక్తులతో కిటకిటలడాయి. వేకువ జామున నుంచి భక్తులు మహా శివుడి దర్శనం కోసం బారులు తీరారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రుద్రహోమాలు, లింగార్చనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. చేవెళ్లలో కొలువైన వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా వంశపార్యంపర ధర్మకర్త అర్చకులు దేవుని వామనాచారి, పండితుల ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్ల కల్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం భక్తులకు వినుల విందు కలిగించింది. అనంతరం నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. కొనగట్టు క్షేత్రంలో వైభవంగా శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అలాగే చేవెళ్ల కొనగట్టు శివాలయంలో భ్రమరాంబ సామేత మల్లికార్జున స్వామి, అమ్మవార్లకు నిర్వహించిన ప్రత్యేక పూజలో స్థానిక నాయకులతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు చేవెళ్ల తాజా మాజీ సర్పంచ్ శైలజ ఆగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అలంపల్లి వీరేందర్ రెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, నాయకులు సున్నపు వసంతం, గుడిమల్కాపూర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగలి యాదగిరి, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, చేవెళ్ల వార్డ్ మెంబర్ మల్గారి మల్లారెడ్డి, జంగారెడ్డి, కొనగట్టు ఆలయ కమిటీ సభ్యులు పొట్ట ప్రశాంత్, మాణిక్యం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పునరుత్పాదక రంగంలో శక్తి గ్రూప్ రూ 1700కోట్ల పెట్టుబడి

ఖైరతాబాద్, ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి) :

సోలార్ పంపులు, మోటార్ల తయారీ సరఫరాదారు అయిన శక్తి పంప్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ పునరుత్పాదక ఇందన రంగంలో భాగంగా రూ.1700 కోట్ల గణనీయమైన పెట్టుబడిని ప్రకటించడం జరిగిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ విస్తరణ పునరుత్పాదక ఇంధనం, ఎలక్ట్రిక్ వాహన రంగాలలో మా స్థానాన్ని బలోపేతం చేస్తుందని, అలాగే గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా ఈ ప్రాంతం సామాజిక ఆర్థిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని తెలిపారు. శక్తి పంప్ బలమైన ఉనికిని కలిగి ఉందని, 2500 మందికి పైగా ఉద్యోగులను కలిగి, 04 ప్లాంట్లను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. శక్తి గ్రూప్ ఇప్పటికే రూ.500కోట్లకు పైగా స్థిర మూలధన పెట్టుబడిని పెట్టిందన్నారు. ఈ గ్రూప్ 1200 రకాల పంపులు, మోటార్లు కంట్రోలర్‌లను దేశీయంగా అభివృద్ధి చేసిందన్నారు. ఇది ఆవిష్కరణ స్థానిక నైపుణ్యంపై దాని దృష్టిని ప్రతిబింబిస్తుందని, భారతదేశంతో పాటు, శక్తి గ్రూప్ యుఎఈ, ఎఎస్ఏ వంటి దేశాలలో దాని స్వంత కంపెనీలను కలిగి ఉందని, 100 కంటే




ఎక్కువ దేశాలకు ఎగుమతులతో అంతర్జాతీయ కంపెనీ హోదాను సంపాదించిందని పేర్కొన్నారు.

## మొయినాబాద్ బీజేపీ అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యం ఘనంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 12 మంది విద్యార్థులకు ఉత్తమ చెక్కుల పంపిణీ

మొయినాబాద్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు మాదాపురం శ్రీకాంత్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రియతమ నేత చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మండలంలో చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కే. ఎస్. రత్నం కేక్ కటింగ్ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉత్తమ విద్యార్థులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్ లో మన పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాంజర్ల ప్రకాష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ కన్వీనర్ ఎల్గాని వెంకటేష్ గౌడ్, ఎస్ సి మోర్చా అధ్యక్షులు బంటు



జ్ఞానేశ్వర్, జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, జిల్లా ప్రభాకర్ రెడ్డి ,జుంజూరు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, బీజేవైఎం జిల్లా సెల్ కన్వీనర్ ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శివరాత్రి అభిషేకాలు

- ఘనంగా నిర్వహించిన రామకోటి రామరాజు దంపతులు



రాయపోల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

శివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం మహాశివునికి పంచామృత అభిషేకాలు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులకు శివనామ స్మరణతో ఉపవాస దీక్షలతో మహాశివుణ్ణి భక్తితో వేడుకుంటారన్నారు. శివుని అజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నారు. ప్రతి ఒక్కరూ ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని పఠించాలన్నారు. శివనామ స్మరణతో ప్రాంగణం మారుమ్రోగింది.

## కళ్యాణం.. కమనీయం!

- అయ్యప్ప స్వామి ఆలయంలో వైభవంగా శివపార్వతుల కల్యాణం



చేర్యాల ప్రజాజ్యోతి

మహా శివరాత్రిని పురస్కరించుకొని బుధవారం చేర్యాల పట్టణం లోని అయ్యప్ప స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వేకువ జాము నుంచే ఆలయంలో విశేష పూజలు జరిపించారు. కోరిన కోర్కెలు తీర్చుతూ... భక్తులకు కొంగుబంగారాన్ని అందిస్తున్న మహా శివుడిని హరహర మహాదేవ ఓం నమ శివాయ్య అంటూ పంచాక్షరీ మంత్రంతో ఆలయం మార్మోగింది..పరమశివుడిని భక్తి ప్రపత్తులతో కొలిచేందుకు భక్తులు ఆది దేవుడిని దర్శించుకు నేందుకు అయ్యప్ప స్వామి ఆలయానికి క్యూ కట్టారు. ఈ మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించి పరవశించిపోయారు. భక్తులు శివపార్వతులకు ఒడి బియ్యం సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాద కార్యక్రమం చేపట్టారు. ఆలయంలోని విద్యుద్దీపాల అలంకరణతో అందంగా ముస్తాబు చేశారు. జాగారణ ఉండే భక్తుల కోసం సాంస్కృత కార్యక్రమాలు భజనలు, హరికథలు సంకీర్తనలు నిర్వహించారు. అంతకు ముందు స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. రాత్రి మహా మంగళహారతి నిర్వహించారు.

## మల్లన్న ఆలయానికి ప్రింటర్ కంప్యూటర్ సిస్టం సెట్ అందజేత



చేర్యాల (ప్రజాజ్యోతి) :

కొమురవెల్లి మల్లికార్జున స్వామివారి దేవస్థాన కార్యాలయం కు హనుమకొండ చెందిన భక్తుడు ఆకుల నరేష్ కంప్యూటర్ సిస్టం సెట్ ప్రింటర్ విరాళముగా అందజేశారు. ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి బుద్ధి శ్రీనివాస్, పర్య వేక్షకులు సిరిగిరి శ్రీరాములు సిబ్బంది ఉన్నారు .

## ఒకే రోజులో ఏసీ, ఎయిర్ కూలర్ డెలివరీ చేయనున్న క్రోమా

సోమాజిగూడ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :

ఈ వేసవి కాలంలో క్రోమా నగరంలో ఒకే రోజులో ఎయిర్ కండిషనర్లు, కూలర్లు డెలివరీతో వేడిని అధిగమించడాన్ని సులభతరం చేస్తోందని క్రోమా ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ, ఎసి, ఎయిర్ కూలర్లను ఒకే రోజులో డెలివరీ చేయటమనేది వినియోగ దారులకు మరింత దగ్గరగా క్రోమాను తీసుకురావడానికి మేము చేస్తోన్న ప్రయత్నాలలో భాగం అన్నారు. దేశవ్యాప్తంగా 28 నగరాల్లో ఒకే రోజు డెలివరీలను అందించనున్నామని వెల్లడి చేదుకు మేము సంతోషిస్తున్నామని అన్నారు. గాడ్జెట్‌లు, చిన్న ఉపకరణాల కోసం దాని త్వరిత డెలివరీ సేవ విజయంపై ఆధారపడి, వినియోగదారులు ఇప్పుడు ఎటువంటి ఆలస్యం లేకుండా తక్షణ శీతలీకరణ సౌకర్యాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు. సౌకర్యవంతమైన రీతిలో ఓమ్నిఛానల్ షాపింగ్ అను భవాన్ని అందించాలనే తమ ప్రయత్నాలలో భాగంగా క్రోమా ఇప్పుడు సమీప దుకాణాలలో క్రోమా డాట్ కామ్ లో, టాటా న్యూ యాప్ ద్వారా సాయంత్రం 6 గంటలకు లోపు ఆర్డర్ చేసిన ఎంపిక చేసిన ఏసిలు, ఎయిర్ కూలర్‌లను ఒకే రోజులో డెలివరీలను అందిస్తోందని తెలిపారు. ఈ వేసవి వేడిని అధిగమించడానికి ఏసిలు, కూలర్లపై అదే రోజు డెలివరీని ఆస్వాదించడానికి ఆలస్యం చేయకుండా సౌకర్యాన్ని ప్రాధాన్యతగా చేసుకోవడానికి సమీపంలోని క్రోమా స్టోర్లలో లేదా క్రోమాడాట్ కామ్ ,టాటా న్యూ ద్వారా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయాలని వినియోగదారులను కోరారు.

## భక్తి శ్రద్ధలతో శివరాత్రి ప్రత్యేక పూజలు

**-భక్తులతో కిట కిటలాడిన శివాలయాలు**

నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి



మహా శివరాత్రి సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో తో పాటు, జిల్లా లోని వివిధ మండలాల పరిధిలోని గ్రామాలలో శివాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పబ్బతి అంజనేయ స్వామి దేవాలయం,ఓం నగర్ కాలనీలోనిపబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భముగా నూతనంగా ప్రతిష్టించిన ఉమా మహేశ్వర స్వామి వారికి వేదమూర్తులైన బ్రాహ్మణులచే విదిరా మంత్రోచ్చారణ మధ్య పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వాసవి క్లబ్ వనితా క్లబ్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు సుబ్రహ్మణ్య స్వామి దేవాలయంలో పండ్లు పంపిణీ నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి.

# జిల్లాలో ప్రసిద్ధి పొందిన పుణ్యక్షేత్రం నందీశ్వర మహాక్షేత్రం

- ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి
- భక్తజన సందోహం నడుమ మహాశివరాత్రి ఉత్సవాలు
- పాల్గొన్న మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
- బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి
- శివనామస్మరణతో మార్మోగిన ఆలయాల పరిసరాలు



యాచారం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):

జిల్లాలో కీసర పవిత్ర పుణ్యక్షేత్రం అనంతరం మండల పరిధిలోని నంది వనపర్తిలో కొలువైయున్న నందీశ్వరాలయం జిల్లాలో ప్రసిద్ధి పొందిన పుణ్యక్షేత్రమని ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నందివనపర్తిలోని నందీశ్వరాలయం, సిద్దేశ్వరాలయంలో మాజీ సర్పంచ్ ఉదయశ్రీ, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, బియన్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి ఇతరులతో కలిసి వేద పండితుల మంత్రోచ్చరణాలు, భక్త జన సందోహం నడుమ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద ఉదయం నుంచే బారులు తీరిన ప్రజలు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల శివనామ స్మరణతో అర్చకుల వేదమంత్రోచ్ఛరణలతో క్షేత్ర పరిసరాలు మార్మోగాయి. శివరాత్రి శోభతో ఆలయాలు అలరారుతున్నాయి. భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ గ్రామంలో నందీశ్వరుడు కొలువై ఉండడం ఈ ప్రాంత ప్రజల అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. నందీశ్వర, సిద్దేశ్వర దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు మహా అద్భుతంగా కొనసాగుతున్నాయని అన్నారు. భక్తజన సందోహం నడుమ బ్రహ్మాండంగా జరుపుకుంటున్న శివరాత్రి ఉత్సవాలు ప్రజల భక్తుల భక్తిశ్రద్ధలకు ప్రతీక అన్నారు. భగవంతుడు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, నాయకులు ఉప్పల భాస్కర్, మంకాల దాసు, వరికుప్పల సుధార్, పొలమోని రామకృష్ణ యాదవ్, నెర్రే శ్రీశైలం, పంది సుధాకర్, లిక్కి వెంకటరెడ్డి, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పరిగి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):




జస్టిస్ కొండా మాధవ రెడ్డి ఫౌండేషన్ (జేకేయంఆర్) ఆధ్వర్యంలో చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా జస్టిస్ కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ద్వారా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో ఉన్న మొదటి ఉత్తమ విద్యార్థులకు ప్రోత్సాహకం గా నగదు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా పరిగి బీజేపీ నాయకుల సమక్షంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. బుధవారం పట్టణ శివాలయం వాసవి కన్యాకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముఖ్య కార్యకర్తలు అందరు ఎంపీ ని కలిసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్ పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి పరిగి రూరల్ మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి. నస్కల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, దస్తయ్య ఎరగడపల్లి రమేష్, నర్సింలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు వేముల కిరణ్, మల్లేశం, శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం సంఘం మహిళా అధ్యక్షురాలు సువర్ణ, విజయలక్ష్మి , వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు





బషీరాబాద్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండల కేంద్రంలో బుధవారం రోజు చేవెళ్ల ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డి బ్రిలియంట్ స్కూల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంలో కొండ మాధవరెడ్డి ఫౌండేషన్ చేవెళ్ల పార్లమెంటు పరిధిలో పదవ తరగతి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహంగా నగదు 2500 రూపాయలు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంలో మండల బిజెపి అధ్యక్షుడు, జిల్లా నాయకులు,మండల బిజెపి సీనియర్ నాయకులు మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం ఫౌండేషన్ తరపున పదవ తరగతి విద్యార్థులకు మొదటి స్థానం సాధించిన బషీరాబాద్ మండలంలో వివిధ గ్రామాల పదిమంది విద్యార్థులకు చెక్కుల అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలు కాక క్రిస్మస్ వేడుకలకు ఎన్నో కార్యక్రమాలకు కేకులు పంపిణీ హాస్టల్లో పేద విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దేవుని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు జగన్ ముదిరాజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రఘు, బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కయ్యం వెంకటరెడ్డి జీవన్ని, ప్రశాంత్, హనుమంత్ రెడ్డి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల పదవ తరగతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలు





**కుల్కచర్ల మండలం ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి**

కులకచర్ల మండల కేంద్రంలో భారత ప్రభుత్వ విప్ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిక జన్మదిన వేడుకలు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, జె కె ఎం ఆర్ ఫౌండేషన్ రిసోర్స్ పర్సన్ రామచంద్రయ్య గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విశ్వేశ్వర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా జెకె ఎం ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13 మంది టెన్త్ క్లాస్ టాప్ విద్యార్థిని, విద్యార్థులకు ఒక్కరికి 2500/- రూపాయల చెక్కులు పంపిణీ చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు గారు ఈ సందర్భంగా ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు మంది మార్బలంతో, వందల కార్లు ర్యాలీలు తీసే నాయకులను మనం చూస్తూ ఉంటాం కానీ, సాదాసీదాగా బీద విద్యార్థులకు ప్రతి సంవత్సరం సహాయం చేస్తూ ఆదుకునే వ్యక్తి విశ్వేశ్వర్ రెడ్డి రెడ్డి గారు అని అన్నారు. ఈ సందర్భంగా టెలికాం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,చంద్ర లింగం, శ్రీశైలం పలువురు నాయకులు మాట్లాడుతూ అనుక్షణం చేవెళ్ల అభివృద్ధి ఆకాంక్షించే ప్రజల మనషి మన ఎంపీ గారు మధ్యతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ తన వంతు సహాయంగా పేద విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చాలనే ఒక దృఢమైన సంకల్పాన్ని తీసుకొని ముందుకు సాగుతున్న శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు జెమినీ సూర్యకాంత్ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మొనాచారి, రామకృష్ణ, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు కాట్రావత్ మహేష్ నాయక్, ఓబిసి మోర్చ మండలం అధ్యక్షులు చలివేంద్ర మహేష్, మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్, యువ నాయకులు వెన్న చెడు రాజు, మొగులయ్య, ధనుంజయ్, గాదె మల్లేష్, పోమల నరేష్, బాయికాడి వెంకటేష్ ధర్మ తదితరులు పాల్గొన్నారు..

# కుటుంబ సమేతంగా రుద్రాభిషేకంలో పాల్గొన్న ఎనుముల తిరుపతిరెడ్డి





## - భక్తుల శివ నామస్మరణతో మార్మోగిన శైవాలయాలు

**కొడంగల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి న్యూస్**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి సతీ సమేతంగా గాడి బాయి శివాలయానికి చేరుకోగా పురోహితులు కిట్టు స్వామి, దత్తు స్వామి లు శాలువా కప్పి ఆహ్వానించి పురోహితుల వేదమంత్రాల మధ్య పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, అంతకుముందు శివలింగానికి రుద్రాభిషేకంతో పాటు తదితర అభిషేకాదులు కుటుంబ సభ్యులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి. వార్ల విజయ్ కుమార్. మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్. మాజీ మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి. యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్. దౌల్తాబాద్ మండల అధ్యక్షులు వెంకట్రావు. మాజీ మున్సిపల్ కో ఆప్షన్స్ సభ్యులు మున్నీర్. పట్టణ అధ్యక్షులు నయుం.మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. సోమశేఖర్. దాము. రాము.తార్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొబైల్ కొనుగోలు చేస్తే వాహనం రూపంలో అదృష్టం తలుపు తట్టింది

## - వినియోగదారునికి ద్విచక్ర వాహనాన్ని అందజేసిన సంగీత మొబైల్స్ సంస్థ

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):**

సంక్రాంతి పండుగ సందర్భంగా మొబైల్ కొనుగోలు చేస్తే ఆ వ్యక్తికి అదృష్టం తలుపు తట్టింది. అది ఏంటో అనుకుంటున్నారా అయితే ఈ విషయం మీకు తెలియాల్సిందే నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి మఖ్తల్ పట్టణ కేంద్రంలోని సంగీత మొబైల్స్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా 50వేల రూపాయల ఒప్పో మొబైల్ కొనుగోలు చేశాడు. సంగీత మొబైల్స్ లో సేల్స్ స్కీం ద్వారా వినియోగదారునికి ద్విచక్ర వాహనం గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ఒప్పో మొబైల్ కొనుగోలు చేసి సేల్స్ స్కీం ద్వారా ద్విచక్ర వాహనాన్ని గెలుపొందిన కొత్తపల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తికి బుధవారం మఖ్తల్ పట్టణ కేంద్రంలోని సంగీత మొబైల్స్ వద్ద సంగీత మొబైల్స్ స్టేట్ హెడ్ రాజేష్ కట్ల, ప్రవీణ్ కుమార్ సేల్స్హెడ్,మదన్ కుమార్ ఏ ఎస్ ఎం మరియు సంగీత మొబైల్స్ మఖ్తల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష 60 వేల విలువగల హోండా కంపెనీ యూనికాన్ ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనం గెలుపొందిన అశోక్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా మొబైల్ కొనుగోలు చేయడంతో తనకు మొబైల్ రూపంలో అదృష్టం వరించిందని సేల్స్ స్కీం ద్వారా ద్విచక్ర వాహనం గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని సంగీత్ మొబైల్ మరియు ఒప్పో వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేట్ హెడ్ రాజేష్ గారు మాట్లాడుతూ దేశంలో మిగతా మొబైల్స్ వినియోగ సంస్థల కన్నా సంగీత మొబైల్స్ నందు చాలా ఆఫర్స్ మరియు అతి తక్కువ ధరలో మొబైల్స్ ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీ,ఏసీ, స్మార్ట్ వాచెస్, ఇయర్ బడ్స్,ఈటిసి వినియోగ దారులు ఇట్టి ఆఫర్స్ ను వినియోగించుకుని సంగీత మొబైల్స్ లో కొనుగోలు చేసి కచ్చితమైన బహుమతిని పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రములో ఒప్పో టీం సభ్యులు పాల్గొన్నారు.

# పరిగిలో భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి

## - శివనామస్మరణతో మారుమ్రోగినా ఆలయాలు
## - సోమసూత్ర శివాలయంలో ప్రత్యక పూజలు



**పరిగి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):**

నియోజకవర్గంలో మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో గ్రామ గ్రామానా పూజ కార్యములను నిర్వహించారు. ఆలయాలు శివ నామస్మరణతో మారుమ్రోగాయి. పరిగి పట్టణంలోని సోమ సూత్ర శివాలయంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి-ఉమారెడ్డి దంపతులు స్వామి వారిని దర్శించుకుని, స్వామివారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వారిని ఆశీర్వదించారు. శివరాత్రి పర్వదినం నియోజకవర్గ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. ప్రతి ఒక్కరూ మహాశివరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

# మహా కుంభమేళాలో జిల్లా గ్రంధాలయ చైర్మన్

## - ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రంధాలయ చైర్మన్ దంపతులు





**చేవెళ్ల ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):**

దేశ చరిత్రలో మహోన్నత ఘట్టంగా నిలిచేలా కొనసాగుతున్న మహా కుంభమేళలను రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు.ప్రయాగ్ రాజ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా కుంభమేళా ప్రపంచంలోనే అద్భుతమైన,ఆధ్యాత్మికమైన అపురూపమైన దృశ్యం అని ఆయన అన్నారు.త్రివేణి సంగమంలో పుణ్య స్నానమాచరించడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి కోట్ల సంఖ్యలో భక్తులు తరలిరావడం చూస్తుంటే ఇలాంటి మహా అద్భుతమైన ఘట్టంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.